క్లుప్తంగా

వైభవంగా మర్లమ్మ జాతర



మర్లమ్మ జాతరలో పాల్గొన్న భక్తులు.

ఆకివీడు: మండలంలోని సిద్దాపురం శివారు నందమిల్లిపాడు గ్రామంలో ఆదివారం గ్రామ దేవత జాతరను జరుపుకున్నారు. జాతరలో కేరళ డప్పు వాయిద్యాలు, గరగ నృత్యాలు, బొమ్మలాటలు, సన్నాయి మేళాలతో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. జాతర కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొర్ల శివ, చినమిల్లి పెంటయ్య, అద్దాల వాసు, నందూరి శ్రీను,పసుపులేటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భావ ప్రచార పరిషత్ భక్తి సమ్మేళనం



భక్తి సమ్మేళనంలో పాల్గొన్న పెద్దలు

కాళ్ల: రామకృష్ణ సేవా సమితి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ప్రాతళ్లమెరక గ్రామంలో మంధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ భక్త సమ్మేళనం కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. వేగిరాజు శివ వర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో పలువురు స్వాములు ప్రసంగించారు. శితికంఠానందాజీ, వావిలాల వెంకట రామకృష్ణ శాస్త్రి, నాయిని జ్యోత్స్న, గంగవరం శ్రీదేవి, వినీచితనంద స్వామీజీ, భవాని ప్రాణమాతాజీ, ధర్మాత్మ ప్రాణమాతాజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు తెలియజేశారు. చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు ప్రవచనాలు వినేందుకు తరలివచ్చారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లి ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయ ఈఓకు సన్మానం



ఈఓ సూర్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేపాక వారి సత్రం ఫౌండర్ ఛైర్మన్ రేపాక వీర్రాజు, ఆలయ సూపరింటెండెంట్ మెండెం స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు జంధ్యం ఉప్పరి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బల్ల పూజలు



దగ్గులూరులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూరు, గవరపేట రజక జన సంఘీయులు సంయుక్తంగా ఆదివారం బల్లపూజలు జరుపుకున్నారు. సంక్రాంతి రోజున బల్లకు పూజలు చేసి బట్టలు ఉతకడం నిలుపుదల చేశారు. ప్రతి రోజూ బల్లకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఆదివారం గవరపేట, దగ్గులూరు గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మంగళవాయిద్యాలతో పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొని బల్లలకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. సంఘ అధ్యక్షుడు ఆదుర్తి శివరావు, ఉపాధ్యక్షుడు దేవాడ నీల వెంకటేశ్వరరావు, అంతర్వేదిపాలెం చాముండేశ్వరరావు, లంక నరసింహమూర్తి, పాలిమేర సాయి, దేవాడ లక్ష్మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పండు గొప్పే

- తీర ప్రాంతాల్లో విస్తరిస్తున్న సాగు
- వనామీ రొయ్యల సాగు నష్టాలతో ఆసక్తి
- పండు చేపను పెంచేందుకు ఆక్వా రైతుల మొగ్గు

భీమవరం అర్బన్: మండలంలోని చెరువుల్లో పండుగొప్ప చేప సాగు విస్తరిస్తోంది. ఈ చేప ధర పెరగడంతో రైతులు సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. చేపలలో రారాజుగా పిలిచే ఈ చేపలో అధిక ప్రొటీనులు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండటంతో ఈ చేపకు ధర ఎక్కువగా మార్కెట్లో పలుకుతుందని రైతులు అంటున్నారు. గత కొంతకాలంగా శీలావతి, కట్ల చేప ధర తక్కువగా ఉండటం, వనామీ రొయ్యలు వైరస్ బారిన పడటంతో రైతులు పండుగొప్పను పెంపకంపై మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా పండుగొప్ప చేప ధర మార్కెట్లో స్థిరంగా ఉండటంతో తీర ప్రాంతం ఆ చేప పెంపకానికి అనువుగా ఉండటంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. భీమవరం మండలంలోని లోసరి, దొంగపిండి, నాగిడిపాలెం, నాగేంద్రపురం, కొత్తపూసలమర్రు, దెయ్యాలతిప్ప, వెంప తదితర గ్రామాల్లో సుమారు రెండు ఎకరాల్లో పండుగొప్ప చేప పెంపకం సాగిస్తున్నారు. సప్పు, ఉప్పు నీటిలో పెరిగే పండుగొప్ప చేప కేజీ రూ. 370 ఉండగా 4 కిలోలు పైగా వచ్చిన చేపలకు రూ. 480 మార్కెట్ ధర ఉంది. ఈ చేపను హౌరా, ముంబై, గోవా, కోల్‌కత్తా, బీహార్, ప్రాంతాలకే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తుంటారు.

పెంపకం ఇలా

లోతు ఎక్కువగా ఉన్న ఎకరం చెరువుల్లో 200 నుంచి 400 వరకు పండుచేప పిల్లలను వదులుతూ ఉంటారు. వీటికి ఆహారంగా చైనా గొరకలు, చిన్న చేపలను ఆహారంగా వేస్తుంటారు. బతుకున్న చేపలను మాత్రమే వేటాడటం ఈ చేప ప్రత్యేకత. ఇలా ఏడాది కాలం లోపు పెంచితే సుమారు కిలో నుంచి 5 కిలోల వరకు ఒక్కో చేప పెరుగుతుందని రైతులు అంటున్నారు.

చిన్న, సన్నకారు రైతులు మొగ్గు

ఎకరం, రెండు ఎకరాలలో సాగుచేసే వనామీ సాగులో నష్టాలు రావడంతో చిన్నకారు రైతులు ఎక్కువగా వీటిని పెంచేందుకు మొగ్గుచూపిస్తున్నారు. పెంపకంలో పెట్టుబడులు పోగా మిగులుబడి ఉంటుందని రైతులు అంటున్నారు. జూన్, జూలై నెలలో తీర ప్రాంతాలలో సముద్రం నుంచి వచ్చే కాలువల్లోనూ, గుంటల్లోను ఈ సీడ్ దొరుకుతుంది. వీటిని సేకరించి రైతులు చెరువుల్లో వేసి పెంపకం సాగిస్తున్నామని రైతులు అంటున్నారు.

సాగు విధానం

రెండు మీటర్ల లోతు గల ఒక ఎకరం చెరువులో రెండు నుంచి నాలుగు వందలు పండుగొప్ప చేప పిల్లలు వదలాలి. వాటికి ఆహారంగా చైనా గొరకలు, చిన్నచిన్న బతుకున్న చేపలను రోజుకు 50 కిలోల నుంచి 70 కిలోల వరకూ చిన్నచిన్న బతుకున్న చేపలను వేయాలి. ఇలా 12 నుంచి 14 నెలలు వరకు వేయాలని రైతులు చెబుతున్నారు. 2 కేజీల పైబడిన చేపలను పట్టుబడి పట్టి మార్కెట్‌కు తరలించి, చెరువులో ఉన్న కిలో దిగువన ఉన్న చేపలను పెంచితే అధికంగా లాభాలు సాధించవచ్చని రైతులు అంటున్నారు.

దూరప్రాంతాల నుంచి చిన్న చేపలు

పండు గొప్ప చేప కేవలం బతుకున్న చేపలను ఆహారంగా తింటుంది. దీంతో రైతులు కొల్లేరు, మచిలీపట్నం, కైకలూరు తదితర ప్రాంతాలనుంచి లారీలపై డ్రమ్ముల్లో ఆక్సిజన్ పెట్టి బతికున్న చైనా గొరకలు, చిన్న చిన్న చేపలను తీసుకువచ్చి పండు గొప్ప చేపలకు ఆహారంగా వేస్తున్నారు.



చెరువులో పట్టిన పండుగొప్ప చేపలను ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తున్న దృశ్యం



పండుగొప్ప చేపలకు ఆహారంగా వేసే చైనా గొరకలు, చేపలు

బతికున్న చిన్న చేపలు మేతగా వేయాలి

నాకు రెండు మీటర్ల లోతు కలిగిన 2 ఎకరాల చెరువు ఉంది. దానిలో 1200 పండు చేప పిల్లలు వదిలాను. ఏడాది పాటు బతుకున్న చైనా గొరకలు, చిన్న చిన్న చేపలు రోజుకు 60 కేజీల వరకు రోజూ వేస్తున్నాను. సముద్రంలో దొరికే చిన్న చిన్న చేపలను పండుగొప్ప చేప చిన్నప్పటి నుంచి అలవాటు చేస్తే చేప ఎదుగుదల బాగుంటుంది.

– ఎస్.గోపాలకృష్ణ, దొంగపిండి

19వ వార్డులో టిడ్కో గృహాల పట్టాల పంపిణీ



19వ వార్డులో లబ్ధిదారులకు టిడ్కో పట్టాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం(ప్రకాశంచౌక్): పట్టణంలోని 19వ వార్డులో 88 మంది టిడ్కో లబ్ధిదారులు 2వ విడత పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ పట్టణాధ్యక్షులు తోట భోగయ్య, కోడె యుగంధర్ మాట్లాడుతూ పేదవారికి ఉచిత ఇల్లు ఇచ్చి సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. నాడు వైఎస్సార్, నేడు జగనన్న పాలనలో మాత్రమే పేదవాడి సొంతింటి కల నెరవేరిందన్నారు. భీమవరంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కృషితో టిడ్కో ప్లాట్‌లకు సంబంధించి 2వ విడత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు పట్టాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రబ్బాని, మాదాసు రంగబాబు, మానేపల్లి నాగన్నబాబు, నందమూరి ఆంజనేయులు, శేషాద్రి హరిబాబు, మారోజు గణేష్, ఎండీ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మను దర్శించుకున్న కలెక్టర్



కలెక్టర్ పి.ప్రశాంతికి అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కలెక్టర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు ఆలయ సహాయ కమిషనర్ భద్రాజీ, ధర్మకర్తలు శేషవస్త్రాలు అందజేసి, అమ్మవారి ప్రసాదాలు , చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసుల రాజు, తహసీల్దార్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవనంలో ధ్యానం భాగం కావాలి




సాంబశివరావును సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆకివీడు: ప్రతి వ్యక్తి జీవనంలో ధ్యానం ఒక భాగం కావాలని ధ్యానరత్న, డాక్టర్ ఉండ్రమట్ల సాంబశివరావు పిలుపునిచ్చారు. ధ్యానంలో విశిష్ట సేవలందించిన తనకు అపూర్వమైన డాక్టరేట్ అవార్డును యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా పొందడంతో తన జన్మ ధన్యమైందన్నారు. స్థానిక షాదీఖానలో ఆదివారం ఈ సందర్భంగా పలువురు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ వానపల్లి బాబూరావు మాట్లాడుతూ ఎన్నో సభలు, సమావేశాలు, శిక్షణా తరగతుల ద్వారా ధ్యానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారి ఆరోగ్యం కుదుటపడే విధంగా సాంబశివరావు కృషి చేశారన్నారు. లయన్స్ ప్రతినిధి జుంగా దాస్, సీవి సత్యనారాయణ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, జగ్గరోతు విజయ్‌కుమార్, అంబటి రమేష్, పుప్పాల పండు, ఎండీ.జక్కీ,గుండుగొలను సావిత్రి, గొంట్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధి పనుల సోషల్ ఆడిట్

యలమంచిలి: మేడపాడు గ్రామంలో 2022–23 సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులకు ఈ నెల 24 నుంచి 28 వరకు సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేశారు. ఆ వివరాలను వివరించేందుకు ఆదివారం సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో డీఆర్‌పీ దార్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో మేడపాడు గ్రామంలో రూ.24,48,079 విలువైన 103 పనులు చేసినట్లు వివరించారు. సచివాలయ భవనానికి రూ.3,71,426 ఖర్చు పెట్టారన్నారు. ఈ పనులన్నింటినీ తనిఖీ నిర్వహించగా మస్తరు దిద్దుబాటు చేసి రూ.4 వేలు అధికంగా డ్రా చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో ఇల్లు నిర్మించుకున్న కొల్ల మేరీఝాన్సీకి వెళ్లాల్సిన రూ.4410 వేరొకరి ఖాతాకు వెళ్లినట్లు గుర్తించారు. ఆ డబ్బును మేరీఝాన్సీకి తిరిగి గ్రామ సభలో ఇప్పించారు. విత్తనాల బేబి పేరు మీద ఉన్న ఇంటి స్థలంలో వేరొకరు ఇల్లు నిర్మించుకున్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ నాయకులు గంధం సత్యకీర్తి, డేగల వెంకటేశ్వరరావు, అడబాల రామ్మోహనరావు, వర్ధనపు వెంకటేశ్వరరావు ఎస్ఆర్‌పీ కె.మన్మధరావు, టెక్నికల్ అసిస్టెంట్ జీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మేడపాడులో మాట్లాడుతున్న డీఆర్‌పీ దార్ల వెంకటేశ్వర్లు

స్టడీ మెటీరియల్ పంపిణీ

పాలకొల్లు అర్బన్: పదో తరగతి విద్యార్థులకు మార్కుల శాతం పెరగడానికి ప్రభుత్వం అందజేస్తున్న స్టడీ మెటిరీయల్ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు కోరారు. పాఠశాల ఆవరణలో జిల్లా పరిషత్ నుంచి అందజేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. శీలం సూరిబాబు, పీఎంసీ చైర్మన్ కెల్లా పెద్దిరాజు, హెచ్‌ఎం ఝాన్సీరాణి పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మెషీన్ల పంపిణీ



కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో దళిత జేఏసి ఆధ్వర్యంలో 40 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ఉచితంగా రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజ్ కుమార సౌజన్యంతో అందించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొడే యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాశ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా కుట్టు మెషీన్లు పంపిణీ చేయడం అభినందనీయమని రాజ్ ట్రస్ట్ రాజ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో దళిత జేఏసి కన్వీనర్ యేలేటి న్యూటన్, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా సుందరకుమార్, బాలకృష్ణ, కొరప్రాటి అనిత, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, గాదిరాజు రామరాజు తదితరులు పాల్గన్నారు.

రేపటి నుంచి మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలు



క్విట్ ఇండియా స్థూపం వద్ద బ్రోచర్ ను అవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీవిజ్ఞానవేదిక, సెయింట్ మేరీస్, కుష్టు వ్యాధి నివారణ కేంద్రం, క్విట్ ఇండియా స్థూప నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలను భీమవరంలో నిర్వహిస్తున్నామని నిర్వాహక సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, బోండా సుబ్బారావు, అరసవల్లి సుబ్రమణ్యం తెలిపారు. స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలతో అన్ని ప్రాంతాల్లోనూ సదస్సులు, అంటరానితనం నిర్మూలన ర్యాలీలు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, జతి కులమత రహితంగా అందరితో కలిసి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, ఎస్ కే చాన్ భాషా, షేక్ బాబాజీ సాహెబ్, పి.అమూల్యరావు, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు వజ్రాయుధమని, ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ మేనేజర్ కె శ్రీనివాస్ అన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ అవరణలో ప్రయాణికులతో ఓటు హక్కు ప్రాముఖ్యత – వినియోగం అనే అంశంపై అవగాహన, ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికులు కొలను ప్రభావతి (గుంటూరు), అర్ సూర్యకాంతం (విజయవాడ), వి రాజబాబు (గుడివాడ) మాట్లాడుతూ సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటర్‌గా నీ కర్తవ్యం విస్మరించరాదని, ఓటు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వేయడానికి వేయించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైల్వే సూపర్ వైజర్ ఎస్.రాము, ఎస్‌కే చాన్ భాషా, మల్లుల సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రహదారుల విస్తరణ పనులు



కవిటంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు, ఇతర నాయకులు

పోడూరు: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. కవిటం గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు ఆధ్వర్యంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వనిధులు రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన పాలకొల్లు–మార్టేరు రహదారి విస్తరణ–అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కలను సాకారం చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీరంగనాధరాజు మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వ నిధులు సుమారుగా రూ.3 కోట్ల వ్యయంతో కవిటం–గుమ్మలూరు రహదారి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం తలపెట్టిన పాలకొల్లు–మార్టేరు రహదారి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల గోపి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పోడూరు, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, మండల కన్వీనర్‌లు పిల్లి నాగన్న, పితాని చిన్నా, సర్పంచ్‌లు చుట్టుగుల్ల పూర్ణిమ, శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఎంపీటీసీ సభ్యుడు కుక్కల సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, మాజీ వైస్‌చైర్మన్‌లు చేకూరి సూరిబాబు, పడాల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'ఆసరా మనసారా'

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని, సీఎం జగన్ బాటలో ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు అత్యంత వైభవంగా అక్కచెల్లెమ్మలకు ఆసరా.. మనసారా అంటూ ఈ నెల 30 నుంచి ఆసరా సంబరాలు నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. ఆదివారం తూర్పుపాలెంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో సీఎం జగన్ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పేరుతో రుణమాఫీ చేశారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబెట్టేందుకు వారి అండగా సీఎం జగన్ నిలిచారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పూర్తిగా రుణమాఫీ చేయడంతో పోడూరు మండలం తూర్పుపాలెంలో ఆసరా.. మనసారా కార్యక్రమం ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకూ నిర్వహించి, తోబుట్టువులకు ఆత్మీయ విందుతో పాటు, చీరలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నిత్యం 7 వేల మందితో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి, చర్చా గోష్టి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ఏకైక నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబు రుణమాఫీ ఇస్తానని మభ్యపెట్టి, ఎన్నికల సమయంలో ఆఖరులో పసుపు కుంకుమపేరుతో అక్కచెల్లెమ్మలను మోసం చేశారన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకునే సీఎం జగన్‌కు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పెనుమంత్ర మండల జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, సర్పంచ్‌లు కోట సరోజినీ, మట్టా కుమారి, చుట్టుగుళ్ల పూర్ణిమ, గొట్టుముక్కల సోనీయా రాణి పాల్గొన్నారు.



తూర్పుపాలెంలో మహిళా ప్రజాప్రతినిధులతో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న కాళ్లకూరు ఆండాల్ గోష్టి సభ్యులు

కాళ్ల: అన్నదాన భవన నిర్మాణానికి కాళ్ళకూరు ఆండాళ్ గోష్టి సభ్యులు విరాళం అందజేయడం అభినందనీయమని ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ ఆదివారం తెలిపారు. కాళ్లకురు గ్రామంలోని వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో కాళ్లకూరుకు చెందిన శ్రీ యతిరాజుల ఆండాళ్ గోష్టి (మహిళా భక్త బృందం) అన్నదాన భవన నిర్మాణానికి రూ.50,000 అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులను గ్రామ పెద్దలు, ఆలయ కార్య నిర్వహణ అధికారి అభినందించారు.

సీఎం జగన్ కోసం బీసీలంతా ఏకం కావాలి



బాలం సత్యనారాయణ

కాళ్ల: రాష్ట్రంలో బీసీలంతా ఏకమై జగన్ మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టుకుంటామని వైఎస్సార్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బాలం సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనను ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఓర్వలేకపోతున్నారని ఘాటుగా విమర్శించారు. తన పాలనలో అందించలేని సంక్షేమాన్ని సీఎం జగన్ అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఓర్వలేక పాలేరులో చంద్రబాబు నాయుడు జగన్‌మోహన్ రెడ్డి పై, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన రాష్ట్ర ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారన్నారు.

థామస్‌విల్సన్‌కు నివాళి



థామస్‌విల్సన్ భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: యండగండి పేరిష్ పాస్టర్ రెవరెండ్ వర్ధనపు థామస్ విల్సన్ మృతిపట్ల డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తన సంతాపం తెలిపారు. ఆదివారం యండగండిలోని పాస్టర్ భౌతికఖాయాన్ని సందర్శించిన పీవీఎల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీనియర్ పాస్టర్‌గా క్రైస్తవలోకానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మృతి తీరనిలోటని అన్నారు. పీవీఎల్ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి,వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి తదితరులు ఉన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో భీమవరం డివిజన్ జట్టు విజయం

భీమవరం: భీమవరం, నరసాపురం డివిజన్లలోని వివిధ పోలీస్ స్టేషన్ల మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో నరసాపురం డివిజన్ జట్టుపై భీమవరం డివిజన్ జట్టు విజయం సాధించింది. భీమవరంలోని డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడామైదానంలో ఈ పోటీలు నిర్వహించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భీమవరం డివిజన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 105 పరుగులు చేయగా, చేధనలో నర్సాపురం డివిజన్ జట్టు 79 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇరుజట్లలోని ఆటగాళ్లను డీఎస్పీ బి.శ్రీనాథ్ అభినందించారు.